REGD. NO. A. 40

ఒక ప్రతి 0-3-0

శుక్రవారం 8-5-59

# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 19

## భావతరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

కళా వెంకట్రావుగారి ఆకస్మిక మరణం మూలంగా ఖాళీబడిన కొత్తపేట నియోజక వర్గంలో వుపఎన్నిక సంప్రాప్తమై, నామినేషన్లు దాఖలు గావడంకూడ జరిగిపోయింది. కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయంకూడా పూర్తి అయింది. ఈ నిర్ణయంలో, ముఖ్యమంత్రి అంతటివాడు స్వయంగా ఆ నియోజకవర్గ ప్రజలను కలుసుకొని ఏర్పాటుచేశారు. ఆ జిల్లావాడు కాబట్టి మంత్రి శ్రీ పట్టాభిరామారావు, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు కాబట్టి శ్రీ పిడతల రంగారెడ్డి గారలుకూడా ఈ సెలక్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుతం కౌన్సిల్ సభ్యుడుగావున్న శ్రీ మం పూర్తిగా కోరబడినవి. కాంగ్రెస్‌పట్ల, ప్రభుత్వంపట్ల ప్రజలలోవున్న వ్యతిరేకతను ప్రజ్వలింపజేయుటకు కమ్యూనిస్టులు పనిచేస్తున్నారుగాని, ఆ అసంతృప్తిని తమపార్టీకి అనుకూలంగా త్రిప్పుకోగలశక్తి వారిలో యీనాడు లేదు. అది ఏనాడో పోయింది. అదీగాక, ఇదివరకటి చిత్తశుద్ధి, కార్యదీక్ష కమ్యూనిస్టులలో యీనాడు కొరవడినట్లు కనబడుతుంది. అందువల్ల కమ్యూనిస్టులు స్వయంగా అభ్యర్థిని పెట్టుకున్నా, లేక వేరొక అభ్యర్థిని బలపరచినా ఒరిగేదేమీ లేదు. ఈ అన్నికారణాలతో కొత్తపేటలో కమ్యూనిస్టుఅభ్యర్థి పరాజయాన్ని — ఆపార్టీ

మంత్రి సంజీవరెడ్డి గారలు పాల్గొన్న "త్రివేణీ సంగమ" సమావేశంలో తాను రాజకీయాలనుండి వైదొలగి, సర్వోదయ సేవలో నిమగ్నుణ్ణి కాగలనని ప్రకటించాడు శ్రీ పి. వి. జి. రాజా.

రాజా కలుసుకుని రాష్ట్రవ్యాపితమైనది కాదు; అది విశాఖజిల్లావరకుమాత్రం పరిమితం. ఆ కలుసుకుబడికూడా రాజకీయమైనది కాదు; దానధర్మాలకు, సాహిత్యాది కళాపోషణకు ప్రసిద్ధి చెందిన వారికుటుంబతరంగా సంక్రమించినది. వారు ప్రజా నాయకులు గాదు, కొంతమంది మేధావులైన రాజకీయ వాదులకు పరిచితుడైనవ్యక్తి. వీరు ఆంధ్రలో సోషలిస్టుపార్టీకి మూలస్తంభం. వీరు ఎటువుంటే ఆ సోషలిస్టుపార్టీ బలంగావుంటుంది. ఆంధ్రలో సోషలిస్టుపార్టీబలం—దాదాపు — పి. వి. జి. రాజాగారి వ్యక్తిగత బలమంటే వాస్తవదూరం గాదు. వారి పూర్వులు కవిపండితులను పోషిస్తే, రాజాగారు రాజకీయ పార్టీలను పోషిస్తారు. కాని రాజా స్వార్థమెరుగని రాజకీయవాది. దాతృత్వంలో పెద్దలకు

## సహకార వ్యవసాయం

### తిమ్మారెడ్డిగారి ధోరణి మారిందా?

నిన్నమొన్నటివరకు మంత్రివర్గ సమష్టి బాధ్యతను, పార్టీ క్రమశిక్షణనుగూడా లెక్కచేయకుండా, భూసంస్కరణలు, సహకార వ్యవసాయంవంటి సమస్యలపై రైతుపక్షంగా నిర్భయంగా, నిర్మొగమాటంగా వాదిస్తుండిన వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు, ఈ సంస్కరణలకు సంబంధించి ఖమ్మంకాంగ్రెస్ తీర్మానాలను బలపరచారట. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, అల్లూరుసత్యనారాయణరాజుగారల ప్రసంగాలు విన్నతర్వాత తనకు సహకార వ్యవసాయం మున్నగు వాటినిగూర్చి వున్న అనుమానాలు తొలగిపోయాయని తిమ్మారెడ్డిగారన్నారట.

మంత్రిగా వుండదలచుకున్నపుడు—బయటకైనా— వైఖరి మార్చుకోకతప్పదుగదా!

# పి.వి.జి.రాజుగారి రాజకీయసన్యాసం కాంగ్రెసులో చేరుతారనే వదంతిని బలపరుస్తుందా?

తెన వెంకటసుబ్బరాజుగారిని, యీ కాంగ్రెస్ నాయకత్రయం, కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించారు. వారు నామినేషన్ వేశారుకూడా. వారితో పాటు మరో అయిదుమంది నామినేషన్ పత్రాలు దాఖలుచేశారు. ఇందులో నికరంగా పోటీకి నిలిచేవారెందరో చూడవలసి యున్నది.

ఈ ఎన్నికలో విశేషం కమ్యూనిస్టులు ప్రప్రథమంగా ఉపఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిని పెట్టి పోటీచేస్తున్నారు. ఆంధ్రలో కమ్యూనిస్టులకు తమ అభ్యర్థిని నిల్పే శక్తికూడా లేకుండా పోయిందని ముఖ్యమంత్రి సూటిపోటి మాటలతో ఒకటికి పదిసార్లు చేసిన ప్రకటనలవల్ల, వీరు యీదఫా తమ అభ్యర్థిని నిర్ణయించుకున్నట్లుంది. వీరికి ఎవరెవరి సహకారం లభిస్తుందో అప్పుడే తెలియదు. బహుశా కాంగ్రెస్ వ్యతిరేక శక్తులన్నీ మామూలు ప్రకారం సమీకృతం కావచ్చు.

కొత్తపేటలోకూడా కాంగ్రెస్‌విజయం తథ్యమనేమాట వినిపిస్తున్నది. ఫలితాన్నిగూర్చి యిప్పుడే జోస్యం చెప్పడం బాగుండకపోయినా, కమ్యూనిస్టుపార్టీకి పూర్వపు బలంగాని, ప్రజాభిమానంగాని లేవు. కమ్యూనిస్టులలో మునుపటి సంఘటిత శక్తి లేదు. తక్కిన రాజకీయ పార్టీలలో చాల కాలంక్రితం ప్రవేశించిన అవలక్షణాలు, యీ పార్టీలో 1955 ఎన్నికల అనంతరం

అభ్యర్థి చివరివరకు పోటీలో వుంటే — యిప్పుడే వూహించినా, దురభిమానంతో వెలిబుచ్చే అభిప్రాయంగా బోదు.

* * *

### జయప్రకాష్ మార్గంలో పి. వి. జి. రాజు

మనదేశంలో సోషలిజం అనంతర పరిణామం సర్వోదయమూ అనిపిస్తున్నది. ఒడిదుడుకులు, కొందరిపాటుతోకూడిన విధానాలు, వైఖరులు; తప్పితే రాజకీయాస్త్ర సన్యాసం—భారత సోషలిస్టుల సహజ లక్షణమా అనికూడా భావించవలసి వస్తున్నది. వీరికి మధ్యమార్గమేదీ వున్నట్లులేదు. ఈ దేశంలో ఎటు పోయేది తెలియనివారు నామకార్థులని ఎవరైనా నిర్వచిస్తే విరుచుకుపడతారేమో!

పట్వర్ధన్ ముందే తప్పుకున్నారు; తర్వాత జయప్రకాష్‌జీ జారుకున్నారు; అరుణ బోటివారు మారిపోయారు; పిమ్మట లోహియా కండితుడు చీలిపోయాడు — కడకు భారత దేశంలో కానికి ఆశాజనకంగా వుండిన సోషలిస్టుపార్టీ, సంకరమై, శక్తిహీనమై, నేడు కల్యావశిష్టదశ నందుకున్నది. భారత దేశంలో పటుతరమైన ప్రజాస్వామ్య సోషలిస్టుపార్టీ లేనికొరత జయప్రకాష్‌నారాయణ పుణ్యమనుకోక తప్పదు.

జయప్రకాష్‌మార్గాన్నే విశాఖనగరం రాజాగారుకూడా పోవుటకు నిర్ణయించుకున్నారు. జయప్రకాష్ నారాయణ, ముఖ్య

ఏమాత్రం తీసిపోనివ్యక్తి తన యావదాస్తిని విద్యాసంస్థలకు, ప్రజాహితసంస్థలకు దానం చేసిన త్యాగి.

కుటుంబ పేరు ప్రఖ్యాతులవల్ల తన జిల్లాలో ఏర్పడిన పలుకుబడిని వీరు సద్వినియోగం చేసుకోలేక పోయారేమో ననిపిస్తుంది. తన అస్థిరమైన వైఖరికి తనపట్ల వెర్రి అభిమానంగావే ప్రజలను రాజా పావులుగా

వినియోగించుకున్నారు. ప్రకాశంగారిని గెలిపించిందివీరే; విశ్వనాథంగారిని పట్టుబట్టి ఓడించిందివీరే, శాసనసభకు ఎన్నికైంది వీరే, తర్వాత పార్లమెంటుకు పోయిందివీరే; తన పత్నిని ఎన్నిక చేయించిందివీరే, రాజీనామా యిప్పించిందివీరే; రాష్ట్రంలో ప్రజాసోషలిస్టు పార్టీని పెంచిందివీరే, దిగజార్చింది

—తరువాయి 10వ పేజీలో

నిర్మల స్పెషల్ * * *

కాఫీ పొడి - వక్క పొడి

❖ కాఫీ గింజలు వేయించినవి

పచ్చివి అమ్మబడును

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు — నెల్లూరు

# ★ పల్లెలు ★

## ● శ్రీ బి.యస్.మూర్తిచే తడ విద్యుత్ప్రసారోత్సవం
## ● ఆమనిచిరువెళ్ల అగ్నిప్రమాదం: 72 ఇండ్లదగ్ధం
## ● స్కూళ్ల వార్షికోత్సవాలు: భవన ప్రారంభోత్సవాలు

### తడ పంచాయితీలకు విద్యుచ్ఛక్తి సరఫరా

కేంద్రప్రభుత్వ సాంఘిక సంక్షేమ సహకార శాఖల ఉపమంత్రి శ్రీ బి.యస్. మూర్తిగారు, గత 26 తేది రాత్రి సూళ్లూరుపేట తాలూకాలోని తడ, తడకండ్రిగ పంచాయతీల విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రసారోత్సవం గావించారు. ఆనాటి సభకు జిల్లాకలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గూడూరు రివిన్యూ డివిజనల్ ఆఫీసరు, విద్యుత్ శాఖ ఎక్సిక్యూటివ్ ఇంజనీరు వగైరా అధికారులు, తడ, తడకండ్రిగ పంచాయతీఅధ్యక్షులు వగైరా అనధికారులు, దాదాపు 5 వేలమంది ప్రజలు హాజరయ్యారు.

శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డిగారు మంత్రిగారికి స్వాగతమిస్తూ, తడ పరిసర ప్రాంతాల ప్రజలు చాల వెనుకబడి వున్నారనీ, వారికి యిక్కడ జీవనోపాధులు లభించడం లేదనీ, కావున యిక్కడో సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పాలనీ, ఒక సంక్షేమ కేంద్రాన్ని స్థాపించాలనీ, శ్రీహరికోటకు రహదారి నిర్మించుటకు కేంద్రప్రభుత్వం త్వరగా పూనుకోవాలని కోరారు. తడ, తడకండ్రిగ పంచాయితీల తరఫున శ్రీ ఏ. వెంకటకృష్ణయ్యశెట్టిగారు, మంత్రిగారికి విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు. సూళ్ళూరుపేట తాలూకా వ్యవసాయ కార్మికుల సంఘం కార్యదర్శి, సూళ్ళూరుపేటలో ఒక సామాజిక వికాసకేంద్రాన్ని నెలకొల్పాలనికూడ కోరుతూ విజ్ఞప్తిని సమర్పించారు.

పిమ్మట కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తిగారు మాట్లాడుచూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని వివరించారు. 1960 నాటికి యావద్భారతదేశంలోను సంక్షేమ కేంద్రాలను ప్రభుత్వం నెలకొల్పుటకు కృషి చేస్తున్నదని వెల్లడించారు. ఉమ్మడి వ్యవసాయం ద్వారానే ఆహారధాన్యాల అధికోత్పత్తి సాధింపబడగలదన్నారు. తడ ప్రాంతాభివృద్ధికి కొంతధనమును కేటాయించుటకు ప్రయత్నిస్తానని శ్రీ మూర్తిగారు వాగ్దానంచేశారు. శ్రీ వేణుగోపాలరెడ్డి ప్రజాహిత సేవలను ప్రశంసించారు. శ్రీ రత్నం వందనసమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

సభానంతరం శ్రీ వేణుగోపాలరెడ్డి మంత్రి శ్రీ బి. యస్. మూర్తిగారి గౌరవార్థం విందు చేశారు. —బి. యస్. రావు.

### అగ్నిప్రమాదాలు

నెల్లూరు అగ్నిమాపకదళం వారికి 4 తేది వరుసగా మూడు ప్రమాదాలు తగిలాయి. నెల్లూరు తాలూకా రావూరులో ఆరోజు ఉదయం ఒక గడ్డివాము తగులబడింది; సాయంకాలం కొత్తపాళెంలో రెండు గడ్డివాములు కాలిపోయినవి; కోవూరుతాలూకా విడవలూరులో రెండు యిండ్లు తగులబడినవి. ప్రీతి ఆయినవి.

ఈ సంవత్సరం అగ్నిప్రమాదాలు ఎక్కువగా వున్నట్లున్నది. పల్లెటూళ్లలో మాత్రం గడ్డివాములు యిండ్లమధ్య వేస్తున్నారు. ఏమి ప్రమాదం జరిగినా గ్రామానికంతా నష్టమనే దృష్టితో గ్రామస్తులు వూళ్లో వాములు వేయకుండా కట్టుదిట్టం చేసుకోవడంగాని; లేక ప్రభుత్వాధికార్లు వీటిని నివారించడంగాని జరగడంలేదు. అగ్నిప్రమాదాల నివారణకు యిది అత్యవసరచర్య. కలెక్టరుగారు దీనిపై చర్యతీసుకుంటే, గ్రామాలకు ఎంతో సహాయంచేసిన వారౌతారని మనవిచేస్తున్నారు. —టి. వి.

* * *

ఆత్మకూరు తాలూకా ఆమనిచిరువెళ్ల గ్రామం గత 29 తేది అగ్నిప్రమాదానికి గురియైంది. నిరుపేద గొల్లలు, మహమ్మదీయుల యిండ్లు దాదాపు 70 కాలిపోయినవి. ప్రమాద సమయంలో యిండ్లలో ఎవ్వరూ లేక, మంటలు ఆర్పనందున ఈ సన్నజనం సర్వస్వం కోల్పోవలసి వచ్చింది. 20 పుట్ల ధాన్యం నష్టమై వుంటుంది. కట్టుబట్టలతో వీరంతా బయటకు వచ్చారు. నిరాశ్రయులైన యీ అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం తగిన సహాయం చేయవలెను. —వి. రమణయ్య.

* * *

శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు 2 తేది తాసిల్దారు, గుండాల రమణారెడ్డి వగైరాలతో ఆమనిచిరువెళ్లకు వెళ్లి బాధితులను పరామర్శించి వచ్చారు. 72 యిండ్లు కాలిపోయినవని, అందరూ పేదముస్లిములని కూడా వారు చెప్పారు. సంజీవరెడ్డి నెల్లూరులో కలెక్టరును కలుసుకొని, యీ అగ్నిప్రమాద బాధితులకు వుదారంగా సహాయపడవలసిందిగా విజ్ఞప్తిచేశారు. ప్రమాదానికి గురియైన ప్రతియింటికీ రూ. 30/-లు మంజూరు చేయవలసిందిగా స్థానికాధికార్లు సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది. శ్రీ గుండాల రమణారెడ్డిగారు బియ్యం వగైరాలు దండి బాధితులకు పంచారు. —మా. వి.

### జలదంకి వార్షికోత్సవం

జలదంకి ఉపాధ్యాయ కేంద్ర వార్షికోత్సవము, గత నెల 25 తేదిన జలదంకిలో వైభవంగా జరిగింది. స్పెషల్ డి. ఇ. ఓ. సహోద్యోగి శ్రీ సి. జనార్దనరావు నాటిసభకు అధ్యక్షత వహించారు. కావలి సి ని యర్ డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ యం. హనుమంతరావు సభను ప్రారంభించారు. శ్రీ జి. రామమూర్తి పరిచయ వాక్యాలతో శ్రీ యస్. వి. సుబ్బారావు నివేదిక అనంతరం కావలి కాలేజి అధ్యాపకులు శ్రీ వేమల సత్యనారాయణ, జూనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ ఆర్. విశ్వనాధంగారలు ఉపన్యసించారు. జలదంకి పాఠశాల బాలికలు నృత్యప్రదర్శనాలు గావించారు. శ్రీ బి. వెంకటేశ్వర్లుగారి వందనసమర్పణంతో కార్యక్రమం ముగిసింది. —గుండవరపు రామమూర్తి

### వాసిలి వార్షికోత్సవం

గత నెల 26 తేదిన ఆత్మకూరు తాలూకా వాసిలి పాఠశాల వార్షికోత్సవం, స్పెషల్ డి. ఇ. ఓ. సహాయోపాధ్యాయ శ్రీ సి. జనార్దన రావుగారి అధ్యక్షతను వైభవంగా జరిగింది. ఆత్మకూరు రేంజి స్కూల్స్ డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ బి. వెంకటరత్నం ఉపన్యసించారు. ఆటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించబడినవి. పోటీలలో గెలుపొందినవారికి శ్రీ

—కొరవ 10వ పేజీలో

## ఆత్మకూరు తాలూకాలో మంత్రులు



18 తేది వుదయం ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగ రావుగారు ఆత్మకూరుతాలూకా చౌటభీమవరంలో వీరాపేరు ఆనకట్టకు శంకుస్థాపన చేశారు.



ఆత్మకూరు జాతీయ వికాసకేంద్రానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు గత 18 తేది ప్రారంభోత్సవం జరిపారు.



18 తేది అనంతసాగరంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనానికి మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు శంకుస్థాపనజేశారు. ఆత్మకూరు శాసనసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు స్వాగతమిస్తున్నారు. సభకు అధ్యక్షతవహించిన కౌన్సిల్‌సభ్యుడు డాక్టర్ యం. వి. కృష్ణారెడ్డిగారినిగూడా చిత్రంలో చూడవచ్చు.


వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు * తూర్పు గోదావరిజిల్లా
ప్రశస్తమైన ఆయుర్వేద ఔషధములు లభించును
ఆంధ్రప్రదేశమందంతటను బ్రాంచీలు - ఏజన్సీలు గలవు
బ్రాంచి : : ట్రంకురోడ్డు - నెల్లూరు

